"నా న్నగారూ! పెద్ద దుంగ క వ కింద పల్లెలో కాలుతోందిట" హడావుడి పడుతొట్టుకొచ్చింది శుభ.

"ఏమిటీ! కాలుతోందా?" చేతిలో ఉ పేపరు పక్కన పడేసి లేచారు సీతారాం గా "ఎవరు? ఎవరు చెప్పారమ్మా శుభా కబురు?"

"బంగారయ్య చూశాట్టండీ. నేను చె దగ్గర కూర్చుని చదువుకొంటుంటే ఇ వచ్చి చెప్పాడు. కొబ్బరి బోండాలు దిం రమ్మన్నాను. ఈ పాటికి వస్తోనే ఉంటా

"సరే రానీ. మిగతా వివరాలు తెలుస్తా మళ్లా ఉయ్యాల బల్లమీద కూర్చుని పేప దుకున్నారు సీతారాం గారు.

"అసలు అవి ఎలా తీసుకెళ్లి ఉంటార ప్రతిదీ ఆరా తీసి క్షుణ్ణంగా అర్థం చేస వటం శుభకి అలవాటు. అందువల్లనేనే చదువులో కూడా ప్రతి సంవత్సరం ఫ పాసౌతూ వచ్చింది.

"ఏమిటమ్మా! అలా అడుగుతావు? వలో దుంగలు పడేసి గట్టుకున్న చెట్లకి క తో కట్టాం కదా! అవి తెంపేశారు. గాలి వా దుంగలు కొట్టుకుపోయాయి. వాళ్ల పల్లె ద రాగానే గబగబా పైకి లాగేసుకుని ంట అంతే".

"అవునూ అసలవి కాలువల లే మీకెప్పుడు తెలిసిందీ?"

"శుక్రవారం నాగన్న పాలెం వెళ్లా? వారం తెల్లారి వస్తుంటే తాళ్లు తేలుత యట. ఇదేమిటి తాళ్లు తేలితే దుంగలు య్యాయని పరుగెట్టు కొచ్చి చెప్పాడు. గ బా నేనూ పరుగెట్టా కాలవదగ్గరికి. ఏముం మొద్దులాంటి దుంగలు మూడుకి మూ మాయం".

"ఆహా శనివారం నాటికే మా మా మయ్యా యన్న మాట. నేను పట్నంలో ఉ పోయాను కదూ! అందుకే నాకు తెలియ మీ దుంగలతో కింద పల్లెవాళ్లు పెద్ద మంట వేసుకుని ఉంటారు".

"ఒక్కో దుంగా రెండేసి వేలు ఖ చేస్తుంది తెలుసామ్మా శుభా! శుభ్రమైన చెట్లు. నిష్కారణంగా భోగిమంటలకి ఆప పోయాయంటే నాకు చాలా బాధగా ఉం



"మరి పోలీసు రిపోర్టు ఇవ్వకూడదా నాన్న గారూ?". నిష్టూరంగా పలికింది శుభ.

"పోలీసు రిపోర్టు ఇవ్వగానే దొరికి పోతా యేమిటి పిచ్చితల్లీ? అందాకా వెళ్లకుండానే మనపనిఅవుతుందేమోననిఆశించాను.దుంగలు లేవని నమ్మకంగా తెలియగానే బంగారయ్య వెళ్లి ఊళ్లో అంతా చెప్పి వచ్చాడు. పంతులు గారు పోలీసు రిపోర్టు ఇస్తున్నారు అని కూడా చెప్పాడట. ఎవరేనా చీకటి మాటున తెచ్చి పడేస్తారేమోనని ఆశ. నేవెళ్లి పెద్దకాపుతో మాట్లాడి వచ్చాను. సర్పంచిని కలుద్దామంటే అతగాడు ఇంట్లో లేడన్నారు. ప్రతి విషయం కూతురితో చర్చించటం అలవాటు సీతారాం గారికి. అంతా విని ఏదో ఒక పరిష్కారం సూచిస్తుంది శుభ! కూతురి తెలివి తేటల మీద అపారమైన నమ్మకం ఆయనకి.

తండ్రీ కూతుళ్లు మాటల్లో ఉండగానే ఎవరో కేకేశారు.

"పంతులు గారూ"! అంటూ.

"పెద్దకాపు వచ్చినట్టున్నాడు" అంది శుభ.

ఉయ్యాల బల్ల దిగి ముందు గదిలోకి వెళ్లారు సీతారాం గారు.

"ఏమిటో ఈ నాన్నగారు! అన్నిపనులు శాంతంగానే జరగాలి అంటారు. దేనికీ తొందర లేదు బాబూ!" విసుక్కుంది శుభ. వయసుకి తగ్గ చురుకూ చొరవా ఉన్న పిల్లమరి. ఇర వై ఏళ్లు రాకుండానే డిగ్రీ ఫస్టుక్లాసులో పాస యిన కూతుర్ని చూస్తే ఆ తల్లి తండ్రులకి ఎంతో మక్కువ.

వచ్చినవాళ్లతో మాట్లాడి సీతారాం గారు లోపలికి వచ్చారు. "పెద్ద కాపూ, సర్పంచీ ఇద్దరూ వచ్చారు. సర్పంచి కిందపల్లెకి వెళ్లి మాట్లాడుతానని అన్నాడు. సాయంత్రం వచ్చి ఏ కబురూ చెప్తానని అన్నాడు. ఒక వేళ రాక పోతే రేపు ఉదయం నన్ను పోలీసు కంప్లయింట్ ఇచ్చెయ్యమన్నాడు".

"హమ్మయ్య మీకూ గట్టిగా చెప్పేవాళ్లు ఒకరు కావాలండీ. తెల్లారగానే వెళ్లి ముందు ఆ పని చూసుకురండి".

కూతురైనా తల్లిలా ఆజ్ఞాపించిన శుభని చూసి నవ్వుకుంటూ పొలానికి బయల్దేరారు సీతారాం గారు.

మల్లెల పల్లిలో పోలీసు స్టేషన్ లేదు. ఏ రిపోర్టు ఇవ్వటానికైనా పట్నం వెళ్లాల్సిందే.

# సింగరాజు నాగలక్ష్మి

దొంగలు

ఎందుకు

దొరకరు?

దొరికిన

దొంగలు

ఎవరు?

# దొంగలు జోలికెవు

నెలకోసారి బజారు ప లకి కూడా పట్నం వెళ్లక తప్పదు. బస్సుల వెడి తే గంట ప్రయాణం. అంత సమయం ( యా ణానికి వెచ్చించలేని పంతులు గారు కట ర్ మీదే తిరుగుతారు సాధారణంగా.

తెల్లారగానే బైల్దేరారు సీతారాం గారు న్నా నికి. ఆ పోలీసు స్టేషన్ ఒక పాత కు టిల్లు. బయట అరుగుల మీద నలుగురైద రు పోలీసులు చుట్టలు వెలిగించుకుని పి పా టీలో మునిగితేల్తున్నారు. మెట్లెక్కి ఈ న లోపల ప్రవేశించారు. బెంచీమీద కాళ్లు ట్టు కుని విశ్రాంతిగా కూర్చున్న హెడ్డుగారి ం తానికి అంతరాయం కలిగింది. విసుక్కు యా "ఎవరయ్యా? ఏం కావాలి" అన్నాడు బొం రు కంఠంతో చిరాగ్గా.

"యస్సైగారు లేరా?" అన్నారు సీతా ం.

"ఉన్నవాళ్లంతా చాల్లేదటయ్యా నీకు? ఇ కా యస్సై కావాలా?" అని పెద్ద జోకేసి ు నవ్వాడు. హెడ్డు జోకుకి నవ్వాలి కదా రి అని పోలీసులు వంత పలికారు.

సీతారాం గారికి వల్లు మండింది. "ఇ త కీ యస్సై వస్తారా రారా?" అన్నారు గ ి రంగా.

"వస్తారు వస్తారు కాస్సేపు నుంచోవం బక్క ప్రాణీ" అంటూ తన భారీ కాయా ఒక్కమాటు కదిల్చి మళ్లీ సర్దుకు కూర్చు డు హెడ్.

ముద్దాయిలా అక్కడ నుంచోటం దేని వెనుదిరిగారు సీతారాం. సరిగ్గా అప్పుడే వ డు యస్సై. "ఏంటండీ? ఏం కావాలి?" అన్నా వానెత్తిమీదికేం తెచ్చావు అన్నట్టు చూస్తూ.

సీతారాం గారు వివరంగా చెప్పారు దుంగ దొంగతనం గురించి. రాయటానికి ప్రయత్నిం నరైన ఇంగ్లీషు రానందున "పంతులు గారూ మీరే రాసివ్వండి. అంటూ కాగితాలు అందిం పక్కగదిలోకి వెళ్లాడు యస్సై.

సీతారాం గారు రాస్తూ ఉండగా రెండ జీపులు వచ్చి పోలీసు స్టేషన్ ముందు ఆగాయ చుట్టలూ గిట్టలూ విసిరేసి చేతులు దులుప కుని వచ్చారు పోలీసులంతా. బెల్టు సర్దుకుంటు బయటికి పరుగు తీశారు యస్సై. అందరి ముఖాల్లోనూ భయం. ఎవరొచ్చారో అనుకుంటు సీతారాం గారు రాస్తూ కూర్చున్నారు. ఆయన రిపోర్టు రాసి లేవటం, బయటనుంచి యస్.పి. డి.యస్.పి. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రభృతు లంతా లోపలికి రావటం ఒక్కసారే జరిగింది.

"ఎవరండీ మీరు? ఇక్కడెందుకున్నారు?" సూటిగా సీతారాం గారినే ప్రశ్నించాడు యస్.పి.

తనువచ్చిన పని వివరించారు సీతారాం. ఆయన ఇంగ్లీషు మాట్లాడిన తీరుకి యస్.పి. ఆశ్చర్యపడి కూర్చోబెట్టి "ఏం చదువుకున్నారండీ మీరు?" అన్నాడు. ఈయనమీద ఆయనకేమిటో అభిమానం కలిగింది.

"యమ్.కామ్ పాసయ్యానండీ".

"మరంత చదువుకుని ఇక్కడున్నారేం? ఆశ్చర్యంగా అడిగాడు యస్.పి. మిగతా వాళ్లంతా ఆసక్తిగా వింటున్నారు.

"నేను విజ్ఞానం కోసమేగాని ఉద్యోగం కోసం చదువుకోలేదండీ. వ్యవసాయం మీద అభిమానం కొం[illegible], మరొకరికి ఉద్యోగావకాశం కల్పిద్దామనే ఆలోచన కొంతా ఉండటం వల్ల నేనిక్కడే స్థిరపడ్డాను. కోనసీమ గాలిలోని స్వచ్ఛతా, గోదావరి నీటిలోని పవిత్రతా మనకి ఏ పట్టణాల్లో లభ్యం అవుతాయి చెప్పండి".

"మీ మాటలు వింటోంటే ఒక్కమాటు మీ ఊరు చూడాలని అనిపిస్తోందండీ" అభిమానంగా అన్నారు యస్.పి.

"తప్పకుండా రండి. మీ కృషీవలుల ఆతిథ్యం స్వీకరిద్దురుగాని" మనసారా ఆహ్వానించారు సీతారాం గారు.

యస్.పి. "రేపు వీరి పల్లెకు వెళ్లొద్దాం" అని డి.యస్.పి.కి చెప్పి "వస్తానండీ" అంటూ సీతారాం గారి వద్ద సెలవు పుచ్చుకుని బయటికి నడిచాడు.

డి.యస్.పి అవే మాటలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కి చెప్పి వెనకే బయటికి నడిచాడు. యస్.పి గారికి ప్రత్యేకం కోడి కూర చేయించమని చెప్పటం మర్చిపోలేదు. ఇద్దరూ ఎక్కి కూర్చోగానే వారి జీపు కదిలి వెళ్లిపోయింది.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ "విన్నావు గదటయ్యా యస్సై- వారిద్దరితో బాటూ నేనూ రావాల్సి ఉంటుంది. యస్.పి. గారితో బాటు డి.యస్.పి. గారికి కూడా కోడి లేకపోతే బాగోదు. రెండు కోళ్లు తెప్పించి ఉంచు." అంటూ తనూ జీపులో బైల్దేరాడు.

ఆయనటు పోగానే యస్సై "ఏమంటావయ్యా హెడ్డు! ఈయనకే రెండు కోళ్లు చాలవే ఇక యస్.పి. డి.యస్.పి.లకి ఏం పెడతాం?

మొత్తం నాలుగు కోళ్లు వండించు" అని ఆర్డర్ వేసేశాడు.

అందాకా శ్రోతలా మిగిలిపోయిన సీతారాం గారికి అప్పుడిక తన చేతిలో కాగితం యస్సై చేతిలో పెట్టి బయటికి నడవటానికి అవకాశం వచ్చింది.

వెనకే వచ్చాడు హెడ్డు. "ఏం సార్. పెద్ద ఆఫీసరునే మీ ఊరికి రప్పిస్తున్నారే" అంటూ మహా గౌరవం ఒలకబోస్తూ పలుకరించాడు. ఇంతకు ముందు "నుంచోవయ్యా" అన్న మాట మర్చిపోయినట్టున్నాడు.

సీతారాం గారు జవాబివ్వక ముందుకు నడిచాడు. "వెళ్లిపోతే ఎలా సార్! పెద్దవారిని మీ ఊరు తీసుకు పోతున్నారు. కాస్త మర్యాద చేసి పంపుతే బాగుంటుంది. మేము ఎవ్వరం తినంలెండి. పెద్దవారికి నాలుగు కోళ్లు ఇదిగో ఈ యస్సై గారికి ప్రత్యేకం మరో రెండు కోళ్లు వండించండి" అన్నాడు వెనకే వస్తూ.

ప్రశ్నార్థకంగా చూశారు సీతారాం గారు.

కాస్త గొంతు తగ్గించి గుసగుసగా అన్నాడు హెడ్డు. "మొన్నీ పక్క ఊరికి వెళితే వాళ్లు మూడు కోళ్లు వండి పెట్టారు. మీరు నమ్మండి నమ్మకపోండి. అంతా ఈయనే తిన్నారు" అంటూ లెంపలు వేసుకున్నాడు.

ఓపిగ్గా విన్న సీతారాం గారు "అయ్యా హెడ్డుగారూ! మీరు మా ఊరు వచ్చినా సరే మానినా సరే. నేను శాఖాహారుణ్ణి. ఈ కోళ్ళు కుక్కలు నాకు పడవు" అంటూ విసురుగా మెట్లు దిగారు.

### ఇంటి చావు

ఇద్దరు మిత్రులు బాగా తాగారు.

"ఒరే నాకు బ్రతకాలని లేదురా. ఆ కాలువలోకి దూకి ఛస్తాను" అన్నాడు మొదటివాడు.

"నాకూ చావాలనే ఉందిగాని ఆ చచ్చేదేదో ఇంటికెళ్ళి మా ఆవిడచేతిలోనే ఛస్తాను" అంటూ ఇంటిదారి పట్టాడు రెండవవాడు.

- పద్మశ్రీ(మాణిక్యారం)

గాభరా పడ్డాడు హెడ్డు. "చంపారు గదండీ పోనీ ఓ నాలుగొందలు ఇప్పించండి. మా తంటాలు మేం పడతాం" అంటూ దారికడ్డంగా చేతులు చాపాడు.

"నేను సామాన్యగృహస్తునే" అంటూ రెండు వందలు హెడ్డు చేతిలో పెట్టి "దీంతో ఎంత వస్తే అంతే ఏర్పాటు చేసుకోండి" అంటూ బయటికి రాబోయారు.

"మరి మా మామూళ్లేవి! మేం మాత్రం బ్రతకవద్దా?" అంటూ వెంటబడ్డారు పోలీసులు. మరో వంద కరిగిపోయింది. పరుగులాటి నడకతో వచ్చి స్కూటర్ ఎక్కారు సీతారాం గారు.

సాయంత్రం అయిదవుతోంటే వచ్చాడు పెద్దకాపు తమ్ముడు లక్ష్మయ్య.

"ఏంటండీ పంతులు గారు? పోలీసు రిపోర్టు ఇచ్చేసినారంట పోలీసాఫీసర్లంతా మనూరు వస్తున్నారంట" అంటూ కంగారుగా అడిగాడు.

"అవును. ఆ కబురు నేనింకా ఎవ్వరికీ చెప్పలేదే? నీకెలా తెలిసింది?" ఆశ్చర్యపోయారు సీతారాం గారు.

"పోలీసోళ్లు వచ్చారండి. యస్.పి. గారు వస్తున్నారు విందు పసందుగుండాలంటూ ఊళ్లో కనపడ్డ కోణ్ణల్లా బుట్టలో ఏసుకు పోయారండి."

"అదేమిటి లక్ష్మయ్యా! వాళ్లకి నేను డబ్బిచ్చి వచ్చానే!"

"మీరిచ్చిన డబ్బు సంగతి ఏమోగానీ బాబయ్యా! ఊళ్లో ఒక్క కోడి కూడా మిగల్లేదండి" విచారంగా చెప్పాడు లక్ష్మయ్య.

తెల్లారితే పెద్దపోలీసులు వస్తున్నారన్న వార్త ఊరంతా అట్టుడుకినట్టు ఉడికిపోయింది.

తెల్లవారింది -

ఊళ్లో ఎక్కడా కోడి కూయలేదు.

తెలతెలవారుతుండగా లక్ష్మయ్య సీతారాం గారింటికి వచ్చాడు.

"పోలీసులు వొత్తన్నారని భయంతో దుంగలట్టుకొచ్చి కాలవలో పడేసి కాళ్లు కట్టేసారండి" అని శుభవార్త చెప్పాడు.

సీతారాం గారి మొహం సూర్యోదయంలా వెలిగిపోయింది. ఇంట్లో కెళ్లి వార్త చెప్పగానే "మరి దొంగలు దొరికారా?" అని అడిగింది శుభ.

"మన దుంగలు మనకి దొరికాయి. అదే చాలు" అన్నారు.

ఎండెక్కాక -

మంత్రిగారు ఆ జిల్లాకు వస్తున్నారని, ఆయన్ని కలవడానికి ఎస్.పి. గారు వెళ్లిపోయారని, మల్లెల పల్లికి పోలీసులు రావటం లేదని తెలిసింది.

సీతారాం గారు కేసు ఉపసంహరించుకు రావటానికి పట్నం వెళ్లారు. అక్కడ పోలీసులు మరో వంద వడికేశారు.

ఇంటికి తిరిగి వచ్చిన తండ్రిని శుభ మళ్లీ అడిగింది.

"నాన్నగారూ! దొంగలు దొరికారా?"

"ఆ దొరికారు - పట్నంలో ఉన్నారు" అన్నారు విసుగ్గా.

శుభకేమీ అర్థం కాలేదు.

★

## మూఢనమ్మకాల్లో సైతం మా ఆయన కాప్టెనే

మన క్రికెట్ వీరుడు శ్రీకాంత్‌కు మూఢ నమ్మకాల్లో వున్నంత గురి ఇకదేన్లోనూ లేదేమో... వాళ్ళావిడ విద్యా శ్రీకాంత్ మాటల్లో. "మా ఆయనకు మతం అంటే మహా మక్కువ. రకరకాల నమ్మకాలు కూడా ఎక్కువే...మ్యాచ్‌కి ముందురోజు గెడ్డం గీసుకోడు. బ్లూరంగు ఫాంటు వేసుకుంటాడు. ఫీల్డ్‌లోకి అడుగు పెట్టేముందు సూర్యనమస్కారాలు చేస్తాడు. హనుమాన్ చాలీసా పఠిస్తాడు. గురువాయూర్ స్వామి ప్రార్థన చేస్తాడు. పిచ్ దగ్గరకు వెళ్ళేటప్పుడు రెండో బ్యాట్స్‌మేన్‌కు కుడి పక్కన నడుస్తాడు. న్యూమరాలజీ అంటే చెప్పలేనంత ఇష్టం. ప్రతి సిరీస్‌కు ముందు కేరళలోని గురువాయూర్ గుడికి వెళ్ళివస్తాడు. ప్రతిరోజూ గాయత్రి మంత్రం జపించాల్సిందే." అదండీ విషయం.